


తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



# వర్ధన్నపేటలో కృష్ణ ....... నకిలీ లీలలు




- అనుమతి లేకుండా మెడికల్ ల్యాబ్ కొనసాగింపు...
- ల్యాబ్ టెక్నీషియన్ తో పాటు ఆర్ఎంపీ డాక్టర్ అవతారం...
- తెలిసి తెలియని వైద్యం చేసి జనం ప్రాణాలతో చెలగాటం...
- ఆర్ఎంపీ డాక్టర్ నిర్లక్ష్యం వల్ల వర్ధన్నపేటలో ఇటీవల యువకుడు బలి...
- అయినా పద్ధతి మార్చుకోని ఆర్ఎంపీ డాక్టర్లు...

– చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు....

2

**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:** తెలిసి తెలియని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నా నకిలీ ఆర్ఎంపీ అవతారం. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఏ ఆసుపత్రికి వెళ్లినా ముందు రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు తప్పనిసరి. అనారోగ్య సమస్యతో వచ్చిన రోగులకు ఆర్ఎంపి డాక్టర్లు ఇంజక్షన్లు వేయడం, గ్లూకోజులు పెట్టడంతో పాటు ముందుగా రక్త పరీక్షలకు రెఫర్ చేస్తున్నారు. ఇదే అదునుగా



తీసుకుని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఎలాంటి అనుమతి లేకుండా మెడికల్ ల్యాబ్ నిర్వహిస్తూ దందా కొనసాగిస్తున్నారు. అవసరం లేకున్నా రోగులను ల్యాబ్ పరీక్షలకు పంపుతూ రక్త, మూత్ర పరీక్షలకు అధిక ఫీజులు వసూలు చేస్తూ, రెఫర్ చేసిన డాక్టర్లకు కమిషన్ కూడా ఇస్తున్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కృష్ణ మెడికల్ స్టోర్ అనుమతి లేకుండా తన ఇష్టానికి మెడికల్ ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నారు. అదేవిదంగా ల్యాబ్ టెక్నీషియన్ తో పాటు ఆర్ఎంపీ డాక్టర్ గా కూడా తానే అవతారం ఎత్తడం గమనార్హం. అయితే

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**వరంగల్ బ్యూరో తరంగాలు:** జిల్లా కలెక్టరేట్ కార్యాయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా గురువారం జాతీయ పతాకావిష్కరణ గావించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బంది, విద్యార్థులకు కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

2

## బల్దియా లో అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వరంగల్ టౌన్ తరంగాలు:** బల్దియా లో గురువారం 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా నగర మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండా ను ఎగురవేసి, వందనం సమర్పించారు. అంతకు ముందు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన జాతి నాయకుల చిత్రపటాలకు మేయర్ కమీషనర్ కార్పొరేటర్లు పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో దేశానికి స్వాతంత్రం సిద్ధించడం కోసం అమరులైన అమర వీరుల త్యాగాలను మేయర్

2

## వర్ధన్నపేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండల కేంద్రము లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ, రాష్ట , నియోజకవర్గ

3

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

–ఘనంగా ఖిలా వరంగల్ మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

–జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార,పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...

–అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు..







**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు:** వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదానంలో గురువారం 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ,

2

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

(మొదటి తరువాయి)

హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి,శాసన మండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,కె ఆర్ నాగరాజ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ రవీందర్ లతో కలిసి స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. ఉత్త మ సేవలందించిన ప్రభుత్వ అధికారులు,ఉద్యోగులకు ప్రశ



ంసాపత్రాలుఅందించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆ ఎ ˇ ా త ˇ ు ల న ు అలరింపజేశాయి. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ ఏర్పాటుచేసిన స్టాల్స్ లను మంత్రి సందర్శించారు.



బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది స్వాతంత్ర సమరయోధులు ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా లో అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(మొదటి తరువాయి) గుర్తుచేశారు. ఈ సందర్భంగా మేయర్ జీ డబ్ల్యూఎంసీ ద్వారా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. హన్మకొండ లోని పబ్లిక్ గార్డెన్ లోని టౌన్ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ను మేయర్ ఆవిష్కరించారుఅనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు మేయర్, కమిషనర్ లు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్ కార్పొరేటర్లు జన్ను శిభారాణి అనిల్ కుమార్, అరుణ విక్టర్, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, నల్ల స్వరూపారాణి, గుండు చందన పూర్ణచందర్, మరుపల్ల రవి, సురేష్ జోషి, బస్వ రాజు కుమారస్వామి, రమా తేజస్వి, వేముల శ్రీనివాస్ తో పాటు అదనపు కమీషనర్ బల్దియాలోని అన్ని విభాగాల ఆధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

(మొదటి తరువాయి) తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా కలెక్టర్,జిల్లా పరిషత్ సీఈవో, రామిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, ఏవో అబిడ్ అకి, పర్యవేక్షకులు రమేష్, చంద్రశేఖర్, మంజుల, పవన్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## కమాండెంట్ చేతుల మీదుగా పోలీసు పురం పురస్కారాలు

తరంగాలు /ములుగు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లాలోని చలవాయి 5వ బెటాలియన్ పోలీస్ పురస్కారాలను అందజేశారు. అప్రిషియేట్ సర్టిఫికెట్స్ ఐదో బెటాలియన్ కమాండెంట్ అలెక్స చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. మంచి ఉద్యోగ విధి నిర్వహణ చేసినందుకుగాను పి రాములు ఏ ఆర్ ఎస్ ఐ – 45, ఎన్ కిషోర్ కుమార్ %ూజ%–783, పి పవన్ కుమార్ %ూజ%–972,ఈ పురస్కారం సర్టిఫికెట్లును అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్, అసిస్టెంట్ కమాండెంట్స్ , ఆర్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నారాయణ హై స్కూల్ వరంగల్ ఒలంపియాడ్ బ్రాంచ్ నక్కలగుట్ట నందు పాఠశాల ప్రిన్సిపాల్ వంగల అలేఖ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి .ఈ జండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు జెండాఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డీజీఎం రిజ్వానా, కోఆర్డినేటర్స్ సాయి కృష్ణ, హారిక,శిరీష, ఏవో నాగరాజు, పిఈటి చిత్ర సుమన్ గౌడ్ తదితర ఉపాధ్యాయులు మరియు నాయకులు రాపర్తి రాజేందర్ పాల్గొని గణతంత్ర వేడుకలు నిర్వహించడం జరిగింది

# వర్ధన్నపేటలో కృష్ణ నకిలీ లీలలు

(మొదటి తరువాయి)

ఇటీవల వర్ధన్నపేటలో ఆర్ఎంపీ డాక్టర్ ఇంజక్షన్ వేయడంతో వైద్యం వికటించి 26 సంవత్సరాల యువకుడు మృతి చెందిన విషయం తెలిసిందే. అదే తరహాలో పర్మిషన్ లేకుండా ఎవరి ఇష్టానుసారంగా వారు మెడికల్ షాపులు, క్లినిక్, ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నారు. దీనిపై ల్యాబ్ టెక్నీషియన్ ను వివరణ కోరగా పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాను ఇంకా పర్మిషన్ రాలేదని తెలిపారు. ఆర్ఎంపీ డాక్టర్లు రోగులను పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపిస్తున్నారని తెలిపారు. రోగులు ఆస్పత్రికి వెళ్ళినప్పుడు డాక్టర్లు వారం రోజులకు సంబంధించిన మందులు, ఇంజక్షన్స్ గ్లూకోజులు పెడుతున్నారు. అలాంటప్పుడు వాటిని మేము పెట్టడంలో తప్పేముందని ప్రశ్నించిన వారిని దబాయిస్తున్నారు. అంతే కాకుండా ఉన్నతాధికారులకు కూడా ఈ విషయం తెలుసని నకిలీ కృష్ణ చెప్పడం గమనార్హం.

### నిబంధనలకు నీళ్లు

ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ల్యాబ్ లు ఇష్టారాజ్యంగా ల్యాబ్, క్లినిక్ ఏర్పాటు చేసుకుని అడ్డగోలుగా సంపాదించాలనుకున్న వారికి ఇదో రకమైన వ్యాపార మార్గంగా మారింది. అర్హత లేని నిర్వహణ వల్ల ఓవైపు మనుషుల ప్రాణాలు పోతున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదు. ఆర్ఎంపి వైద్యం ఆర్ఎంపీ వైద్యం వికటించి యువకుడు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి మరోసారి పునరావృతం కాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టి నకిలీ వ్యవహారంపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. నిబంధనలకు నీరు వదిలిన మాదిరిగా నకిలీ వైద్య వ్యవస్థ పురుడు పోసుకుంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పట్ల ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా మనుషుల ప్రాణాలతో చెలగాటమాడుతూ అర్హత లేని వైద్యం చేస్తూ, అనుమతులు లేని ల్యాబ్ ఏర్పాటు చేసుకుని అమాయకపు ప్రజల్ని నిలువునా దోపిడీ చేస్తున్న వారిపై తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### చోద్యంచూస్తున్న అధికారులు

ఎలాంటి అర్హత లేని వారు ఆర్ఎంపీ డాక్టర్లుగా కొనసాగుతూ, వచ్చిరాని వైద్యం చేసి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ల్యాబ్ లు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా అధికారుల స్పందించి అర్హత లేకుండా వైద్యం చేస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ ఆర్ఎంపి వ్యవస్థ, ల్యాబ్ పై తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


(మొదటి తరువాయి) ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ మరియు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా,బ్లాక్ మండల, గ్రామ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులు





మండల పరిషత్ కార్యాలయంలో...

# వర్ధన్నపేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు



వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని పి.ఎ.సి.ఎస్ కార్యక్రమంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా జాతీయ జెండాను ఆవిష్కరించారు. వీరితోపాటు డైరెక్టర్లు, అధికారులు తదితరులు ఉన్నారు.












వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా చైర్మన్ ఆంగోతు అరుణ జాతీయ జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఇ.జోనా,కౌన్సిలర్లు,అధికారులు ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు ఉన్నారు.



అగ్నిమాపక కార్యాలయంలో...

## తొర్రూర్ పట్టణ కేంద్రంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు



తరంగాలు/తొర్రూర్ :తొర్రూర్ పట్టణ కేంద్రంలో అన్నారం రోడ్డు చౌరస్తాలో వాహనాలను పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా ఎస్సై జి ఉపేందర్ మాట్లాడుతూ, వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిన, వాహనాలకు రిజిస్ట్రేషన్స్ పేపర్లు వాహనదారులకు లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపినట్లు అయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు వేగంగా నడిపించిన, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలుకు పంపించడం జరుగుతుందని, ఆయన హెచ్చరించారు. పలు వాహనాలను తనిఖీలు నిర్వహించి వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలను లైసెన్సులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , పోలీస్ కానిస్టేబుల్స్ సాయి కృష్ణ విజయేందర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వరంగల్ టౌన్ తరంగాలు:వరంగల్ మండి బజారులో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు మమ్మద్ సాజిద్ పాషా ఆధ్వర్యంలో ఆగస్టు 15 గురువారం రోజున 78వ సంవత్సర స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జర్నలిస్ట్ అధ్యక్షుడు సాజిద్ పాష జండా ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఫెడరేషన్ కమిటీ అయినా తరువాత రెండోసారి జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగిందని అధ్యక్షుడు సాజిద్ పాషా గుర్తుచేశారు. తదనంతరం అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా,గౌరవ అధ్యక్షులు ఎం ఏ నయీం , వహీద్ గుల్షన్, మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ,సుభాష్ చంద్రబోస్, నెహ్రూ అలాగే మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ అశ్వకుల్లా ఖాన్ మరెన్నో ముస్లింల త్యాగాలతో పోరాడి స్వాతంత్రం గురించి ప్రాణాలను అర్పించారు అలాగే స్వాతంత్రం గురించి కులమతల అతీతంగా అందరూ కలిసికట్టుగా కృషి చేసి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా స్వాతంత్రం సాధించుకున్నారు మనం కూడా దేశ అభివృద్ధి కోసం పాల్పడాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా తోపాటు కార్యదర్శి ఎం ఎ నయీం,కోశాధికారి మహమ్మద్ అమీర్, ముఖ్య సలహాదారులు వహీద్ గుల్షాన్,వైస్ ప్రెసిడెంట్ ఎండి అక్రమ్, మన్వర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ యాహీయ జబ్రీ, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ బాబర్,ఎండి ముబాషీర్, ఎండి మోమిన్,ఎండి బషీర్, మిర్జా పతే ఓలా ఖాన్,మాజిద్ హుస్సేన్,ఎండి ఇమ్రాన్ ఎండి ఆఖిల్ తదితరులు పాల్గొనారు